మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 1 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8

## ఈద్ నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

వేలాదిమంది ముస్లిం సోదరులకు కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేసిన ఎంపీ



**అనంతపురం. మార్చి 31 మనంన్యూస్ ప్రతినిధి :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అనంతపురం అశోక్ నగర్, డ్రైవర్స్ కాలనీల్లోని ఈద్గా మైదానంలో సోమవారం నిర్వహించిన ఈద్ నమాజ్ ప్రార్థనల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. భక్తి, శ్రద్ధ, ఉపవాస దీక్షలతో రంజాన్ మాసాన్ని

మిగతా 2లో

## సంప్రదాయబద్ధంగా "శ్రీ విశ్వావసు" నామ సంవత్సర "ఉగాది" ఉత్సవాలు



- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు
- సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా పంచెకట్టు, కండువాలు ధరించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరు
- ఎద్దులబండితో ఊరేగింపు, ప్రత్యేక పూజలు, ఉగాది పచ్చడి సేవనం, కవి సమ్మేళనం,పంచాంగ శ్రవణం, తదితర కార్యక్రమాలతో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహణ
- అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు కృషి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 31 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆదివారం ఉగాది వేడుకలు - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ , జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా కలెక్టరేట్ ముఖ ద్వారం వద్ద ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దులబండిలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వయంగా రెవెన్యూ భవన్ వరకు నడుపుకుంటూ విచ్చేయగా, వారిని మంగళ వాయిద్యాలతో

మిగతా 2లో



## ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా చేశారు..కనీస విజ్ఞత ఉందా

- ఒక మనిషి చావును అడ్డం పెట్టుకుని కుల రాజకీయాలు చేస్తారా
- ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ పై పరిటాల సునీత ఆగ్రహం
- పాపిరెడ్డిపల్లి ఘటనలో ఒక వ్యక్తి చనిపోవడం బాధాకరం
- ఆ కుటుంబానికి సాయం చేసేందుకు ముందుకురండి.. నేను వస్తాను
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశారు
- పరిటాల పేరు వాడితేనే మీకు రాజకీయ భవిష్యత్ ఉంటుందా



**అనంతపురం, మార్చి 31 మనంన్యూస్ :** ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా పని చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ కనీస విజ్ఞత లేకుండా వ్యవహరిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి ఘటనలో తమ కుటుంబంపై చేస్తున్న

మిగతా 2లో

## మడకశిరలో పండుగ పూట విషాదం

ఇద్దరు పిల్లలతో సహా తల్లిదండ్రులు ఆత్మహత్య



**మడకశిర, మార్చి 31,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో ఉగాది పర్వ దినోత్సవం సందర్భంగా అదివారం తల్లి తండ్రి ఇద్దరు కుమారులతో కలసి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు మడకశిర పట్టణంలోని గాంధీ బజార్ లో నివాసం ఉంటున్న బంగారు నగలు వ్యాపారి కంసల కృష్ణా చారితో పాటు భార్య సరళమ్మ,కుమారులుసంతోష్ 10వ తరగతి, భువనేష్ 6వ తరగతి చదువుకుం టున్న మొత్తం నలుగురు ఆత్మ హత్య చేసుకున్నారని వారు తెలిపారు.పిల్లపాపల తో పండుగ రోజు నా ఇంటిల్లి పాది పండుగ చేసుకునే సందర్భంగా ఇలాంటి విషాద కర సంఘటన పట్టణవాసులనుఒక్కసారిగా ఆందోళనకు గురిచేసింది.ఈ కుటుంబానికి ఏ కష్టం వచ్చి ందో కానీ ఉగాది పండుగ రోజు ఆత్మహత్య చేసుకోవడందురదృష్టకరం.తండ్రితల్లిఇద్దరు కుమారులు ఒకేసారి ఆత్మహత్యకు పాల్పడినపూర్తి వివరాలుపోలీసులదర్యాప్తులో తెలియాల్సిఉంది.

## వైసిపి కార్యకర్త హత్యతో పాపిరెడ్డిపల్లిలో ఉద్రిక్తత...

➲ భారీ పోలీస్ బందోబస్తు ➲ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ హౌస్ అరెస్ట్



**అనంతపురం మార్చి 31 మనంన్యూస్ ప్రతినిధి:** రామగిరి ఎంపీపీ పదవికి జరిగే ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలోని పాపిరెడ్డిపల్లిలో వైసిపి కార్యకర్త లింగమయ్య, అతడి కుమారుడిపై శనివారం రాత్రి ప్రత్యర్థులు దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలకు గురైన లింగమయ్య(65) అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.దీనితో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆధ్వర్యంలో ధర్మవరం డి.ఎస్.పి. హేమంత్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా తన సామాజిక వర్గానికి చెందిన వైసిపి కార్యకర్త లింగమయ్యను ఎమ్మెల్యే పరిటాల సునీత సమీప బంధువులు ఓ పథకం

మిగతా 2లో

## ఆర్యవైశ్య విద్యార్థుల విద్య అభివృద్ధి వారి గౌరవం పెంచుతుంది



○ ఆర్యవైశ్యులు వ్యాపారము,ఇతర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి ○ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం మార్చి 31 మనం న్యూస్:** ఆర్యవైశ్య విద్యార్థుల విద్యాభివృద్ధి ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవం పెంచుతుందని, ఆర్యవైశ్యులు వ్యాపారము మరియు ఇతర అన్ని రంగాల్లో అభివృద్ధిచెందాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ కోరాడు. సోమవారం అనంతపురం నగరంలోని రాయలసీమ కళాశాల వైశ్య విద్యార్థి వసతి గృహము ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాస్టల్ రేనోవేషన్ మరియు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలలో అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారా యణ, రాష్ట్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి.అంబికా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు వ్యాపారంలో నీతి, నిజాయితీ నిర్వహిస్తు న్నారని, విద్యార్థులకు, వృద్ధులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశాడు. పేద పిల్లలకు విద్యతో పాటు,గత 75 సంవత్సరాల నుండిచక్కటి

మిగతా 2లో



# ఈద్ నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

పూర్తి చేసుకున్న ముస్లిం సోదరులు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.పవిత్ర రంజాన్ పండుగ మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. నమాజ్ చేసి పిల్లలను మంచి ప్రయోజ కులుగా తీర్చిదిద్దాలని ఎంపీ సూచించారు. రంజాన్ మాసంలో పేదలకు దానధర్మాలు చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని పేర్కొన్నారు.కాగా ఈద్ ప్రార్థనలో పాల్గొన్న వేలాదిమంది ముస్లింలకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కూల్ డ్రింక్స్ అందజేశారు.వీటిని శివ ప్రసాద్, ఐ.ఎం.ఎం భాషా చేతుల మీదుగా ఎంపీ అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్దయత్తున పాల్గొన్నారు.








# ఆర్యవైశ్య విద్యార్థుల విద్య అభివృద్ధి వారి గౌరవం పెంచుతుంది

హాస్టల్ వసతి కల్పించడం ఆర్యవైశ్యుల గొప్పతనం అని కొనియాడారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు వ్యాపారంతో పాటు అన్ని రంగాల్లోరాణించాలని,సమాజంలోమంచిపేరు, ప్రతిష్టలతో పాటు, సామాజిక, రాజకీయ రంగాలలో మరింత బలపడాల్సిన అవసరం ఉందని తెలియ జేశాడు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సలహాదారులు పోతుల సురేష్, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, గోపమచ్చ నర్సింహులు, ఇల్లూరు లక్ష్మయ్య, పిన్ని నాగరత్నం, సిరిగుప్ప వెంకటేశ్వర్లు, శబరి,జయంతి సత్యారాం, పట్టణ ఆర్యవైశ్యసంఘాలనాయకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# సంప్రదాయబద్ధంగా "శ్రీ విశ్వావసు" నామ సంవత్సర "ఉగాది" ఉత్సవాలు

డిఆర్ఓ, ఆర్డీఓ, జిల్లా అధికారులు, తదితరులు స్వాగతించారు. అనంతరం రెవెన్యూ భవనంలో ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. తదనంతరం చిన్నారుల నిర్వహించిన సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. ఆ తరువాత ఏలూరు ఎంగన్న ఆధ్వర్యంలో రాధారాం, చంద్రశేఖర్ శాస్త్రి, వెంకటేశ్వర ప్రసాద్, వన్నప్పలతో కవి సమ్మేళనం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. అనంతరం శ్రవణానందంగా ఎన్.సీతారామమోహన్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాస్త్రోక్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాది ఉత్సవాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ తరఫున జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారన్నారు. 3వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అత్యంత తొందరగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు చిత్తశుద్ధితో వేగంగా పనిచేయాలన్నారు. వచ్చే సంవత్సరం ప్రణాళికలో భాగంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ని స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ గా చేపట్టాల్సి ఉందన్నారు. హార్టికల్చర్ లో జిల్లా తలసరి ఆదాయం రాష్ట్రంలోని గోదావరి జిల్లా కన్నా ఎక్కువగా ఉందని, దీనిని సంతృప్తి స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తామన్నారు. అన్ని రంగాల్లో జిల్లా టాప్6లో ఉండేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 46 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంకుని తయారు చేశామని, రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకుని తయారుచేసి అందించిన మొట్టమొదటి జిల్లా అనంతపురం జిల్లా అని అన్నారు. ల్యాండ్ బ్యాంక్ తయారుకి కృషి చేసిన జాయింట్ కలెక్టర్ ని, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసిం చారు. అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ఇందులో అందరూ భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఆనందంగా ఉండాలని, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.ఈ సందర్భంగా రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, తదితరులు జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అందరికీ వేద పండితులు ముచ్చుకోట కోదండపాణి, శివారం మఠం నాగరాజు, కరణం కిషోర్, పూజారి రామకృష్ణ లచే వేదఆశీర్వచనాలు అందించారు. తదనంతరం వేద పండితులకు జిల్లా కలెక్టర్, జెసి సన్మానం చేశారు. ఆ తరువాత కవులను, కళానికేత శ్రీ నిత్య కళానికేతన్ సంస్థ వ్యవస్థాపకులు సంధ్యామూర్తిని, భరతనాట్యం కళాకారిని కుమారి దివ్యశ్రీని, కూచిపూడి కళాకారిని కుమారి కావ్య, అన్నమాచార్య కీర్తన పాడిన కుమారి శుభమంగలను వారు సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులు, ప్రజలతో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, జిల్లా పర్యటక శాఖ అధికారి జయకుమార్ బాబు, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, సిపిఓ అశోక్ కుమార్, ఎస్డిసిలు ఆనంద్, రామ్మోహన్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, ఆర్బిఎస్కే అధికారి నారాయణస్వామి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రియజుద్దీన్, తహసీల్దార్లు హరికుమార్, శ్రీధర్ మూర్తి, శేషారెడ్డి, బ్రహ్మయ్య, మహబూబ్ భాష, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.






# ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా చేశారు..కనీస విజ్ఞత ఉందా

ఆరో పణల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సంఘటన బాధాకరమని.. ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం ఎంత బాధపడుతుందో అది మాకు బాగా తెలుసన్నారు. గతంలో నా భర్త, మామ, పరిటాల హరిని కోల్పోయి ఎంత బాధ పడ్డామో మాకు తెలుసన్నారు. గ్రామంలో ఉగాది పండుగ రోజు జరిగిన ఒక సంఘటనతో ఆవేశంలో ఆయన పై జరిగిన దాడిలో బ్రెయిన్ డెడ్ తో చనిపోయాడన్నారు. ఇక్కడ చనిపోవాలని దాడి చేసిన సంఘటన కాదని.. రాజకీయాలకు, పార్టీలు, కులాలకు అసలు సంబంధమే లేదన్నారు. దీనిని అడ్డం పెట్టుకుని పరిటాల కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు. చనిపోయిన వ్యక్తి ఇంటి పేరు వదిలేసి కురుబ లింగమయ్య అంటూ ఆ కులాన్ని రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రకాష్ రెడ్డి ఆత్మకూరులో ఒక వ్యక్తి తన వ్యక్తిగత కారణాలతో హత్యకు గురైతే.. దాన్ని కూడా మాపై నెట్టారన్నారు. గత 15ఏళ్లుగా కులాల్ని అడ్డం పెట్టుకుని నువ్వు రాజకీయాలు చేయడం అంతా చూశారన్నారు. రాప్తా డులో సీటు కోసం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గొడవలు పడుతూ.. ప్రతిదీ మాకు ఆపాదిస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం పేరు చెబితేనే పెద్ద సైకో దృష్టిలో పడుతామన్న ధ్యాస తప్ప వారికి వేరే లేదన్నారు. వారి పార్టీలో ఏం చేసుకున్నా ఫర్వాలేదు కానీ.. మా కుటుంబానికి, పార్టీకి ప్రతిదీ అంటగట్టడం సరైంది కాదన్నారు. కక్షసాధింపులు అంటూ ప్రతిసారి విమర్శలు చేస్తున్నారని.. మీరు గత ఐదేళ్లలో చేసిన దాన్ని మనసులో పెట్టుకుని ఇప్పుడు అలా చేసి ఉంటే.. మీరు ఒక్క రోజు కూడా తట్టుకుని ఉండేవారా అని ప్రశ్నించారు. మీ అన్న మా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడిని, మా మంత్రి లోకేష్ ను ఎంతగా పచ్చిబూతులు తిట్టాడని దాని పై మేము కక్ష సాధించాలనుకుంటే ఏమయ్యేవారో చూసు కోవాలన్నారు. కురుబలు, బోయలు మా కుటుంబ సభ్యుల్లాంటి వారని.. కులాలతో రాజకీయాలు చేయాల్సిన ఖర్మ మీలాగా మాకు పట్టలేదని పరిటాల సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లి ఘటనలో తప్పు ఎవరిదైనా సరే.. మా బంధువులని మేము వెనుకేసుకుని రాలేదని.. ఇప్పటికే ఒకర్ని అరెస్ట్ చేశా న్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రాకుండా.. శవ, కుల రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆ కుటుంబానికి సాయం చేసేందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామని పరిటాల సునీత అన్నారు.

# వైసిపి కార్యకర్త హత్యతో పాపిరెడ్డిపల్లిలో ఉద్రిక్తత..

ప్రకారం దాడి చేసి చంపారని ఆరోపిస్తూ వైసిపి నేత,హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించడానికి తన ఇంటినుండి బయలుదేరి వెళ్తుండగా పోలీసులు అతడి ఇంటిని చుట్టుముట్టి అతడిని గృహ నిర్భంధం చేశారు.అంతేకాక రామగిరి మండలంలోని ఎన్ ఎస్. గేటు, పాపిరెడ్డిపల్లి సమీపంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. మండలంలో ఎలాంటి గొడవలు తలెత్తకుండా పలుచోట్ల పోలీస్ ఫికెట్ లు ఏర్పాటు చేశారు. పరిస్థితిని జిల్లా ఎస్.పి. వి. రత్న ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ భద్రతాపరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పోలీస్ అధికారులకు ఆదేశాలిస్తున్నారు.అలాగే మృతుని కుటుంబానికి భరోసా కల్పిస్తూ కేసు విచారణ చేపట్టారు. మండలంలోని అనేక గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. ఇరు పార్టీలవారు సంయమనం పాటించాలని, ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా ఎస్.పి విజ్ఞప్తి చేశారు.



# వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులమకండి..అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తాం

### పాపిరెడ్డిపల్లి లింగమయ్య హత్య బాధాకరం.. నివాళులర్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అనంతపురం మార్చి 31 మనం న్యూస్ ప్రతినిధి :** రాజకీయ, వ్యక్తిగత కక్షల పేరుతో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి సమాజంలో అల్లకల్లోలం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. అభివృద్ధికి, సంక్షేమానికి విఘాతం కలిగిస్తూ, హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్నకు మంత్రి సవిత సూచించారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలో కురుబ లింగమయ్య తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. సోమవారం లింగమయ్య మృత దేహాన్ని అతడి స్వగ్రామమైన పాపిరెడ్డిపల్లికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మంత్రి సవిత కురబ లింగమయ్య భౌతిక ఖాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. లింగమయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో ఇపుడిపుడే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జోరందుకున్నాయన్నారు. ఇటువంటి సమయంలో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తావే లేదన్నారు. అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని ఆమె హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సమాజంలో అశాంతికి కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రత్నను మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. అరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి గాసిప్ లూ నమ్మొద్దన్నారు. ప్రభుత్వానికి, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి సవిత కోరారు.



# శ్రీ స్వారమ్మదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం, మార్చి 31,మనంన్యూస్:** పావగడ తాలూకు, కరేక్యాతనహళ్లి సమీపంలోని స్వారమ్మ కొండలో వెలసిన శ్రీ స్వారమ్మదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లుఆలయఅర్చకులుతెలిపారు. ఉదయంవివిధ అభిషేకములు, కుంకుమర్చనలు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక బెంగళూరు, తుమకూరు, శిర, హిరియురు, చళ్కెర, పావగడ, మడకశిర నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కుంచిటి వక్కలిగార సముదాయంనకు చెందిన బెళ్ళేనారు గోత్రంనకు చెందిన అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు, కులబంధువులు తదితరులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు శక్తి యాప్

### – విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న శక్తి టీములు



**పుట్టపర్తి మార్చి 31 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు సోమవారం, మహిళా పిఎస్‌డిఎస్‌పి ఆదినారాయణ పర్యవేక్షణలో శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి జిల్లా వ్యాప్తంగా జనసంచారాలు ఉన్న ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లు మార్కెట్ , తదితర కాలనీలలో నివాసాల వద్దకు వెళ్లి శక్తి బృందాలు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు సెల్ఫోన్లో డౌన్లోడ్ చేయిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల లను వద్దకు శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి తెలియజేసారు శక్తి యాప్‌తో మహిళలు విద్యార్థులు కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు , బాలికలకుతెలియజేశారు. ఆత్మరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీముల యొక్క సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులకు శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయధంగా పనిచేస్తుంది అన్నారు.




# గోరంట్లలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

### – భక్తి శ్రద్ధలతో ముస్లిం మైనార్టీల ప్రత్యేక ప్రార్థనలు



**గోరంట్ల, మార్చి 31 మనంన్యూస్ :** కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం సోమవారం ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో రంజాన్ ( ఈదుల్ ఫితర్) పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల పాత ఈద్గా మరియు నూతన ఈద్గా మైదానాలలో ఈద్గా కమిటీలు ముస్లిం మైనార్టీ కమిటీలు ప్రత్యేక ప్రార్థనలకు అవసరమైన ఏర్పాట్లను నిర్వహించారు,ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ఆయా మసీదులకు చేరుకొని ర్యాలీగా ఈద్గా మైదానాలు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం మత గురువు ఖుర్ఆన్ లోని ఆధ్యాత్మి కతను బోధించారు, సర్వ మానవ జాతికి మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో పాడి పంటలతో ఉండాలని శిరస్సు వంచి అల్లాహ్ ను ప్రార్థించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం మండలం లోని మల్లాపల్లి, బూధిలి, పాలసముద్రం,వానవోలు,పులేరు గ్రామాలలోని ఈద్గా మైదానాలలో ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చౌడంపల్లిలో చౌడేశ్వరి అమ్మవారి జ్యోతోత్సవం ప్రారంభం



**ఓడిచెరువు మార్చి 31,మనంన్యూస్:** మండలం లోని చౌడం పల్లి గ్రామంలో తొగటవీర క్షత్రీయుల ఆరాధ్య దైవం చౌడేశ్వరిఅమ్మవారిజ్యోతోత్సవ కార్యక్రమం సోమవారంఅంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటూ జరిగే ఈ ఉత్సవాలు కన్నుల పండుగలా నిర్వహించ నున్నారు. తొగటవీర క్షత్రీయుల ఆరాధ్య దైవం,గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలతో ,వేద పండితుల వేద మంత్రాల మంత్రోచ్ఛరణతోఅంకురార్పణచేయనున్నట్లు గ్రామ పెద్దలుతెలిపారు. బుధవారంరాత్రి అమ్మవారికి జ్యోతోత్సవం నిర్వహిస్తారు. ఈ పంచమ జ్యోతోత్సవానికి భారీ ఎత్తున అమ్మవారిభక్తులుతరలిరానున్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరిగేఈ పంచమజ్యోతుల కార్యక్రమాన్ని చూడడానికి మండల నలుమూలల గ్రామాల నుంచే కాక ఇతర మండలాల నుంచి భారీగా భక్తులు హాజరు కానున్నారు.



# ముస్లీం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు : జడ్పిటిసి ఉమేష్



**అగళి,మార్చి 31 మనంన్యూస్ :** అల్లాహ్ దీవెనలతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నీ శుభాలు జరగాలని... ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం ముదావహమని... అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ,బీద,ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని జడ్పిటిసి అన్నారు.

# గడ్డివాము దగ్ధం అయిన రైతుకు ఆర్థిక సహాయం

**సింగనమల మార్చి 31 మనంన్యూస్ :** సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామంలో నాలుగు రోజుల క్రితం గడ్డివాము వేరుశనగ పొట్టు దగ్ధం అయిన విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు వెంకటరమణ గడ్డివాము రైతు మంగళ వెంకటేశ్వర్లకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అలానేపశువుల మేత ఒక ట్రాక్టర్ గడ్డి కూడా ఇస్తామని తెలిపారు.అలానే భవిష్యత్తులో ఎలాంటి అవసరమైన ముందుండి తమ కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.అలానే రైతులు పశుయాజమాన్యాలు ఈ వేసవికాలంలో గడ్డివాములు వేరుశెనగ పొట్టు నిలువ చేసుకున్నవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి ఆదిరెడ్డి నాగలగుడం గ్రామ ప్రజలు ఆది మల్లీ సాయి గంగాధర మల్లి లక్ష్మణ మాధవ తదితరులు పాల్గొన్నారు



## ఉదుగూరు శ్రీ కెంచమాంభ దేవికి ప్రత్యేక పూజలు



– ఘనంగా ఉగాది వేడుకలు

**అమరాపురం, మార్చి 31,మనంన్యూస్:** అమరాపురం మండలం, ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. ఉగాది పర్వదినం సందర్బంగా ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు, కుంకుమర్చనలు జరిపి ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదవినియోగం గావించారు. ఉగాది పండుగనుపురస్కరించుకునిభక్తులు బేవు బెల్లం స్వీకరించారు. అనంతరం బంగారు పాళ్యం గ్రామం వద్దవెలసిన శ్రీ బెనవణ్ణ , ఈరలింగన్న స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదంవినియోగించారు. ఈకార్యక్రమంలో ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవి దేవాలయంనకుచెందినసోమేనళ్ళిజానకల్లు గోత్రంనకు చెందిన అన్నదమ్ములు, అక్కచెల్లమ్మలు,నెంటరు,కులబాందవులుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## మోటూరు ఉదయం 13వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**అనంతపురం క్రైమ్ మార్చి 31 మనంన్యూస్** : అనంతపురంలోని సిపిఎం కాలనీలో నివాళులు అర్పించారని ఐద్వా జిల్లా సభ్యులు చంద్రిక, అశ్వినీలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రిక మాట్లాడుతూ మోటూరు ఉదయం అక్టోబర్ 13 1924లో జన్మించి 31 మార్చ్ 2002లో మరణించారని తెలిపారు.మోటూరు ఉదయం ఒక భారతీయ రాజకీయ నాయకురాలు మహిళా హక్కుల కార్యకర్త. ఆమె 18 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా, ఆపై 1992 మరియు 2001 మధ్య ఆ సంస్థకు గౌరవాధ్యక్షురాలు గా ఉన్నారు. 1981 ,2000 మధ్య ఆమె ఏపీ ఎంఎస్ అనుబంధంగా ఉన్న ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్కు ఉపాధ్యక్షురాలుగా కూడా ఉన్నారు.ఉదయం గుంటూరు జిల్లా తురుమెళ్ళ గ్రామంలో జన్మించారు. ఆమె తురిమెళ్ళ గ్రామంలోని కమ్యూనిస్టు సానుభూతిపరుల కుటుంబం నుంచి వచ్చింది. ఆమె కమ్యూనిస్టు నాయకుడు మోటూరి హనుమంతరావును వివాహం చేసుకుంది. తన భర్తతో పాటు ఆమె కొంతకాలం అజ్ఞాతంలో కూడా నివసించారు. ఈ కాలంలో ఫాసిస్ట్ వ్యతిరేక ప్రచార కార్యకలాపాలకు వాహనంగా ఉన్న మొదటి పూర్తి మహిళా బుర్రకథ సాంస్కృతిక సామూహిక నాయకత్వాన్ని వహించింది. ఆమె ఆంధ్రప్రదేశ్లో సైకిల్ తొక్కిన మొదటి మహిళగా కూడా ప్రసిద్ధి చెందింది. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ చీలిపోయినప్పుడు ఆమె భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వైపు మళ్లింది. అత్యవసర పరిస్థితి సమయంలో అణచివేత నుండి తప్పించుకోవడానికి ఆమె మళ్ళీ అజ్ఞాతంలోకి వెళ్ళింది అని, ఆమె ఎన్నో పోరాటాలలో కూడా పాల్గొన్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు చంద్రిక, అశ్విని మరియు వెంకట్ లక్ష్మి, గీత తదితరులు పాల్గొన్నారు.



## బాటసారుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు

**హిందూపురం టౌన్ మార్చి 31 మనంన్యూస్ :** శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన కూడళ్ళలో 5 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉగాది పర్వదినం రోజు రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా తాజాగా సోమవారం మరో మూడు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ ,కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులు వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వస్తూ ఉంటారనివారిదాహార్తితీర్చడంకోసంశాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశించిన విధంగా ప్రధాన కూడలిలో ఐదు చలవేంద్రాలను ఏర్పాటు చేసినట్లుతెలిపారు. మున్సిపల్కార్యాలయం, రహమత్పూర్ సర్కిల్ ,ఎన్టీఆర్ సర్కిల్, చిన్న మార్కెట్,



పాత బిపిఎల్ షోరూం వద్ద ,ఆర్టీసీ బస్టాండ్ ముందు తదితర ప్రాంతాల్లో కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం చేసినట్లు తెలిపారు. చలివేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఫిల్టర్ వాటర్ ను అందిస్తున్నట్లుతెలిపారుకార్యక్రమంలో మున్సిపల్ డిఇమోహన్,ఏ ఈ లు జనార్ధన్, శంకర్ మున్సిపల్ కౌన్సిలర్లుఅంజలిరెడ్డి,సతీష్ కుమార్ , రాఘవేంద్ర, ఇర్షాడ్,అహమ్మద్ ,మల్లికార్జున, మహాలక్ష్మి, భారతి, నాగేంద్రమ్మ, దుర్గా మంజుల నాగమణి నాయకులు హరీష్, నాగేంద్ర పాల్గొన్నారు.

## మడకశిరలో ఒకే కుటుంబంలో నలుగురు ఆత్మహత్య



– సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రత్న

**మడకశిర, మార్చి 31,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని గాంధీబజార్ లో నివాసం ఉంటున్న బంగారం నగల వ్యాపారి కృష్ణ చారితో పాటు భార్య సరళమ్మ, ఇద్దరు కుమారులు సంతోష్, భువనేష్ లు నలుగురు ఆదివారం ఉగాది పండుగా రోజున ఆత్మహత్య చేసుకున్న విషయం తెల్సిందే. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ వి. రత్న,తో పాటు పెనుకొండ డీఎస్పీ వై. వెంకటేశ్వరులు హుటా హుటిన మడకశిర చేరుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థలంను పరిశీలించారు.అక్కడినుంచి స్థానిక ప్రభుత్వ అస్పత్రి చేరుకుని నలుగురి మృత దేహాలను వారు పరిశీలించారు. మృతికి గల కారణాలను, కుటుంబ సభ్యులు ,పోలీస్ అధికా రుల ద్వారా ఎస్పీ ఆరాతీశారు. కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తువేగవంతంచేయాలనిఆమెపోలీసు అధికారులను ఆదేశించారు. మృతి పై అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని , త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ,ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు , ట్రైనీ డిఎస్పి ఉదయ పావని ,అర్బన్, రూరల్ సిఐలు నగేష్ బాబు,రాజ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను పాటించండి క్షేమంగా గమ్యం చేరుకోండి



– ద్విచక్ర వాహనాల్లో అపరిమితి ప్రయాణం ప్రమాదకరం – అర్బన్ సీఐ నగేష్ బాబు

**మడకశిర, మార్చి 31,మనంన్యూస్:** రోడ్డు నిబంధనలను తుచా తప్పకుండా పాటించండి క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకోండి అంటూ మడకశిర అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలతో పాటు ఆటలలో అపరిమితి దాటి ప్రయాణం చేస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవన్నారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే మాత్రం అలాంటి వారు ఎంతటివరైనను సరే ఉపేక్షించేదిలేదని అంతే కాక కఠిన చర్యలు తప్పవని ఆయన తనదైన శైలిలో హెచ్చరించారు.అతివేగం, అవగాహన లేని డ్రైవింగ్ కారణంగా విలువైన ప్రాణాలను అనవసరంగా కోల్పోతున్నారన్నారు. అదుపు చేయలేని వేగం, అవగాహన లేని డ్రైవింగ్ కారణంగా నిండు ప్రాణం బలైపోతుందన్నారు. వాహనదారులు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యానికి చేర్చాల న్నారు.ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించేది పోలీసు వారి కోసం కాదని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తమ ప్రాణాలకు రక్షణ కోసమే హెల్మెట్ అని తెలియజేశారు. ట్రాక్టర్లు లారీల డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడేపేటప్పుడుమద్యం సేవించరాదన్నారు. ఇటీవల రోడ్డుప్రమాదాలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు మద్యం సేవించి నడుపుతున్న వాహనాలలో ప్రయాణించ వద్దని సూచించారు. మద్యంసేవించి,అతివేగంగావాహనాలు నడపవద్దన్నారు. నియమాలు ఉల్లం ఘించే వాహనదారులపై చర్యలు కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఆర్ సి, ఇన్సూరెన్స్ లతో పాటు తప్పనిసరిగా డ్రైవింగ్ లైషన్స్ ధ్రువీకరణ పత్రాలనువాహనాలువెంట ఉంచుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ తమ కుటుంబంతో క్షేమంగా ఉండాలని సీఐ నాగేష్ బాబు కోరారు.

## ప్రతి ముస్లిం ఆర్థికంగా, సామాజికంగా బాగుండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ – ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు

**ధర్మవరం మార్చి 31 మనం న్యూస్ :** ప్రతి ముస్లిం కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బాగుండాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం ధర్మవరం పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దల సందేశాన్ని ఆయన విన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్? మాసంలో ముస్లింలు నిబద్ధతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ నియమ నిష్టలతో గడిపారన్నారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి.. ఆకలి దప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునేపండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాల న్నారు. మహమ్మద్ ప్రవక్తఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందన్నారు. వారు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహకాలు అందిస్తోందని శ్రీరామ్ అన్నారు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మైనా స్వామికి ఉగాది పురస్కారం..

**గోరంట్ల,మార్చి 31 మనంన్యూస్ :** గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చారిత్రక మరియు పురావస్తు పరిశోధకుడు, మైనా స్వామి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉగాది పురస్కారంకి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ఉగాది సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం 'కళారత్న', హంస పతకం మరియు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందిస్తున్నది. విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం లో ముఖ్య మంత్రి



చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మైనా స్వామి పురస్కారాన్ని అందుకున్నారు. శాసన పరిశోధన, లేపాక్షి వీరభద్రాలయ సముదాయానికి సంబంధించి విశేషంగా పుస్తకాల ముద్రణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంఘిక సేవా విభాగంలో పురస్కారాన్ని అందుకోవడం పట్లసాంస్కృతికశాఖసంచాలకులు ఆర్. మల్లికార్జున మైనా స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. విజయనగర సామ్రాజ్యంపై విస్తృతంగా పరిశోధన చేస్తున్న మైనా స్వామి గుర్తింపునకు నోచుకోని, అపరి స్మృతంగా ఉన్న నూటికి పైగా శాసనాలను ఆయన బాహ్య ప్రపంచానికి తెలియజేశారు, తెలుగు కన్నడ సంస్కృత భాషల్లో శాసనాలను ఆయన పరిష్కరించారు.మైనా స్వామికి పురస్కారం లభించడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు రచయితలు పరిశోధకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్‌ను కలిసిన అనంత దేశం నాయకులు

### మంత్రికి ఘన స్వాగతం - ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో నగరంలోని రాజకీయాలపై చర్చ

**అనంతపురం మార్చి 31 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీ.జీ. భరత్ సోమవారం అనంతపురానికి విచ్చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ దేశం నాయకులు ఆయనను కలిశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా టి.డి.పి.అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసి నియోజకవర్గం సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి గురించి మంత్రితో చర్చించారు. ప్రభుత్వ అస్పత్రి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు సుందర్, తదితర నాయకులు మంత్రిని కలిశారు. కాగా నగరంలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రి టి.జీ. భరత్ అనంతపురం విచ్చేశారు. స్థానిక ఆర్.అండ్.బి అతిథి గృహంలో దేశం నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గ రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రితో వారు చర్చించారు. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అనేక



సమస్యలు తమ దృష్టికి తీసుకు వచ్చారని త్వరలోనే అవి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంత్రికి అర్బన్ నియోజకవర్గ నాయకులు ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటి మధు, కృష్ణం రఘు, టిడిపి నాయకులు సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చమన్ ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పరిటాల సునీత



**అనంతపురం మార్చి 31 మనంన్యూస్ ప్రతినిధి:** పవిత్ర రంజాన్ సందర్భంగా అనంతపురం నగరంలోని దివంగత మాజీ జడ్పీ ఛైర్మెన్ చమన్ సాబ్ నివాసానికి పరిటాల సునీత వెళ్లారు. సోమవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చమన్ సాబ్ ఇంటికి వెళ్లి అతడి సతీమణి రమీజా బీ, ఆమె కుమారుడు ఉమర్ ముక్తర్ ఇతర కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.వారితో కలసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.

## ముత్యాల పల్లకిలో అంజన్న ఊరేగింపు



**డి.హిరేహాల్ మార్చి 31 మనంన్యూస్ :** మండల పరిధిలోని మురడి గ్రామం లో ఎంతో ప్రసిద్ధి గాంచిన మురడి ఆంజనేయ స్వామి రథోత్సవ వేడు కలలో భాగంగా అయన పతిమను ముత్యాల పల్లకిలో సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. పల్లకి ఊరేగింపు ఆలయ కమిటీ సభ్యులఆధ్వర్యంలోస్వామివారి దర్శన భాగ్యా న్ని ప్రజలకు కలిగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎండోమెంట్ అధికారి(ఈఓ )నరసింహారెడ్డి,ఆలయకమిటీసభ్యులు,గ్రామప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక కూచిపూడి నృత్యాలయంకు ఐదు స్వర్ణ మంజరి అవార్డులు

**ధర్మవరం మార్చి 31 మనంన్యూస్ :** ధర్మవరంలోని వినాయక కూచిపూడి నృత్యాలయంకు ఐదు స్వర్ణ మంజరి అవార్డులు లభించాయి. నాట్య గురువు శ్రీలేఖకు స్వర్ణ గిరీశ్వర అవార్డు, విద్యార్థులకు "స్వర్ణ మంజరి" అవార్డులు వరించాయి. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు ఈనెల 30న తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో భువనగిరికి చెందిన స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు హైదరాబాద్ లో నిర్వహించిన విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా ధర్మవరం పట్టణానికిచెందినవినాయక కూచిపూడి నృత్యాలయం చిన్నారులకు అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్నవారిలో నాట్య గురువు శ్రీలేఖతోపాటు నాట్యకళాకారులుసునీత,అమృత, హేమావతి, నవ్యశ్రీ, వన్యశ్రీలు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా నృత్య కళాకారులకు గురువుతో పాటు చిన్నారులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

**ధర్మవరం మార్చి 31 మనంన్యూస్ :** ఆల్ ఇండియా హాకీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4 నుండి 15వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ నగరంలో జరుగనున్న 15వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు నుండి ధర్మవరం క్రీడాకారులు ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన వారిలో పట్టణానికి చెందిన ప్రశాంత్, లోకేష్ లు న్నారు.



ఈనెలలో గుంటూరు జరిగిన 15వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్లో సత్యసాయి జిల్లా హాకీ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. అందులో ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు.ఎంపికైనక్రీడాకారులకురాష్ట్రహాకీ అసోషియేషన్ ఉపాధ్యక్షులు సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బంధనాధం సూర్య ప్రకాష్,అసోషియేషన్ జిల్లాగౌరవాధ్యక్షులు.బండివేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు పల్లెం వేణు గోపాల్, ఉపాధ్యక్షులు బీ.వీ. శ్రీనివాసులు, ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్,ఊకా రాఘవేంద్ర,మహమ్మద్అస్లాం,ట్రెజరర్అంజన్న, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , అమునుద్దీన్,కిరణ్, జిల్లా హాకీ కోచ్ హుస్సేన్ లు అభినందనలు తెలియజేశారు.

## శ్రీరామనవమి వేడుకలకు రాష్ట్ర మంత్రి సవితమ్మకు ఆహ్వానం



**గోరంట్ల, మార్చి 30 మనంన్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలో శ్రీ మరవ ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర 06-04-2025 ఆదివారం నాడు శ్రీరామ నవమి పండుగ పర్వదిన సంధర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలోఎద్దుల రాతిబండ లాగుడు పోటిలు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి రాష్ట్రబిసి సంక్షేమ,చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ను ఆదివారం కలిసి రాతిబండ లాగుడు పోటీల కార్యక్రమానికి నిమ్మల శ్రీధర్ ఆహ్వానించారు,ఈకార్యక్రమంలో కురుమాల జయరామ్(హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షుడు),దేవాంగం శ్రీనివాస్, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, కసిరెడ్డిపల్లి శంకర స్టోర్ డీలర్, మామిడి కాయల హరిప్రసాద్, కసిరెడ్డిపల్లి సూరి, పూజారి శివ, నాగేంద్ర, రవి, పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ప్రభుత్వ భవనం



**నంబులపూలకుంట మార్చి 31 మనంన్యూస్ :** వంకమద్ది గ్రామం దాదాపు 15 సంవత్సరాలు క్రిందట గ్రామ సచివాలయం కోసం లక్షలాది రూపాయలతో ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగింది. అప్పుడు నుండి ఇప్పుడు వరకు ఎలాంటి ఉపయోగానికి ఉపయోగపడును ప్రభుత్వ బిల్డింగ్ లాగా నిలిచిపోయింది.ఇప్పుడుకైనా అధికారులు నాయకులు స్పందించి ఆ గ్రామం గ్రాంట్‌గాని ఇతర గ్రాంట్ ద్వారా గాని బిల్డింగ్ కి మరమ్మతులు చేయించి అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాల పెచ్చులు రాలుతూ బిల్డింగ్ పూర్తిగా దెబ్బతిన్నదివిద్యార్థులకుఉపయోగపడేవిధంగా సచివాలయం పాత బిల్డింగును ప్రాథమికపాఠశాలకుఅయినావినియోగించినట్లయితే ఉపయోగపడని బిల్డింగు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కళ్యాణదుర్గం అక్కమాంబ దేవతల జాతరలో డ్రోన్లతో పోలీసుల నిఘా



**అనంతపురం క్రైమ్ మార్చి 31 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ అక్కమాంబ దేవతల జాతరలో భద్రతను పటిష్టం చేయడానికి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుడ్రోన్లుఎగురవేశారు.అధికసంఖ్యలోభక్తులు,ప్రజలు పాల్గొనటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డ్రోన్లను ఉపయోగించి నిఘా ఏర్పాటు చేశారు. జాతర పరిసర ప్రాంతంలో పరిస్థితులను సమీక్షించారు. నేరాలు జరగకుండా లోతుగా నిగ వేశారు.



# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు : క్షమా గుణానికి ప్రతీక రంజాన్



**సోమందేపల్లి టౌన్ మార్చి 31 మనం న్యూస్ :** ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల ఉపవాసాల తర్వాత సోమవారం భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థనలు చేసి ఈద్గా మైదానంలో దువా చదివారు. మనం చేసిన తప్పు ఒప్పులను క్షమించే పండుగే రంజాన్ అన్నారు జామీయా మసీదు ముతువల్లి మహమ్మద్.సోమవారం సోమందేపల్లిలో రంజాన్ ను పురస్కరించుకుని ఈదుల్ ఫితర్ నమాజ్ చదివారు ముస్లిం సోదరులు,ఈ సందర్భంగా మహమ్మద్ మీడియాతో మాట్లాడుతు మానవుడు ఎన్నో తప్పులు చేసి ఉంటాడని,ఆ పాపాలను ఓప్పు చేసుకోవడానికి అల్లాహ్ ఇచ్చిన గొప్ప పండుగ రంజాన్ అని,ఈ పండుగలో ఒక రూపాయి దానం చేస్తే 70 రూపాయల పుణ్యం లభిస్తుందని,ప్రేమ ఆప్యాయత అనురాగాలకు ప్రతీకే రంజాన్ అన్నారు. దుబాయ్, మక్కా ముస్లింల తరహాలో చిన్నారులు సందడి చేశారు. పవిత్ర రంజాన్ మాసంనుభక్తిశ్రద్ధలతోజరుపుకున్నారు. చిన్నా రులు ఒకరినొకరుఈద్ముబారక్ తెలుపుకున్నారు. పెద్దలు వృద్దులు ఆలింగనంచేసుకున్నారు.సందర్భంగా వేలాది మ ం దిముస్లింలుభాయిభాయిఅంటూఐక్యతను చాటుకున్నారు.




# ఆశా వర్కర్ పద్మావతి పరామర్శించిన సిఐటియు నాయకులు



**సింగనమల మార్చి 31 మనం న్యూస్ :** ఆదివారం సింగనమల మండల కేంద్రంలో నివాసమున్న ఆశ వర్కర్ ప్రమాదానికి గురైన పద్మావతి పరామర్శించిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నాగమణి, ఎస్ నాగేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నాగభూషణ, స్థానిక నాయకత్వం మురళి, భారతి, ఎర్రిస్వామి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. మార్చి 15వ తేదీ వ్యాక్సిన్ క్యారియర్ తీసుకొస్తూ ప్రమాదానికి గురైన సింగనమల ఆశా వర్కర్ పద్మావతి బెంగళూరు హాస్పిటల్లో ఆపరేషన్ జరిగింది మూడు రోజుల క్రితం ఇంటికి వచ్చిన నేపథ్యంలో పరామర్శించారు. సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించకూడదు అని హెల్త్ కమిషనర్ ఉత్తర్వులు ఉన్న వాటిని ఉల్లంఘించడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి పద్మావతి ఆరోగ్యం మెరుగు అయ్యేంతవరకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఆమె తిరిగి విధుల్లోకి వచ్చేంతవరకు ప్రతి నెల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఆశా వర్కర్స్ యూనియన్ 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# కృష్ణాచారి కుటుంబం మృతి ఎంతో బాధాకరం

**– రాష్ట్ర విశ్వ కర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నివాళులు**

**మడకశిర, మార్చి 31,మనంన్యూస్:** మడకశిర పట్టణంనకు చెందిన కంసల కృష్ణాచారి కుటుంబం ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం ఎంతో బాధాకరమని రాష్ట్ర విశ్వకర్మ పరి రక్షణ సమితి వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కంసల వర్గం నకు చెందిన కృష్ణా చారి కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర విశ్వకర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణాచారి సోమవారం మృతుల నివాసం చేరుకుని ఆత్మహత్యలుకు గల కారణాలు పట్ల ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల వారి ఆర్థికభివృద్ధికి వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తోందని, అదేవిదంగా విదంగా విశ్వ కర్మ వర్గాల వారికి కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆత్మఅత్యకు పాల్పడ్డ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈకార్యక్రమంలోరాష్ట్రఅధికారప్రతినిధి డంకచారి,కార్యదర్శి నాగభూషణచారి, అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి,తదితరులు, విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.



# శివ అంజన్ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వానం...

**– ఆలయ ధర్మ కర్త డాక్టర్ సునీత శంకర్ లాల్ నాయక్ఆధ్వర్యంలో సీతా రాములు కల్యాణోత్సవం....ఎడ్లబండ్ల పోటీలు**

**– విశిష్ట అతిథులు రాష్ట్ర మంత్రి సవితమ్మ...మహారాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్ సంజయ్ దూల్చంద్ రాథోడ్ హాజరు**

**గోరంట్ల మార్చి 31 మనం న్యూస్ :** గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ కరావులపల్లి తండా వద్ద ఉన్న శివ అంజన్ దేవాలయం వార్షికోత్సవానికి శివ అంజన్ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు తేదీ 06 -04 - 2025 ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 4:00 వరకు దేవాలయ వార్షికోత్సవ ఉత్సవ జాతర ఘనంగా నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి సేవలో పాల్గొనాలని కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హాజరుకానున్నారు.విశిష్ట అతిథి మహారాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్ సంజయ్ దూల్చంద్ రాథోడ్ హాజరుకానున్నారు వారితోపాటు ప్రత్యేక అతిథులు ట్రిబునల్ వైస్ ప్రెసిడెంట్ గుజరాత్ బి




.ఆర్.ఆర్. కుమార్, డిస్టిక్ జడ్జ్ తిరుపతి టి రామచంద్రుడు, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బెంగళూరు బి రమేష్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్కమ్టాక్స్గుజరాత్ వి. బి. విస్లావత్, జాయింట్ కమిషనర్ తెలంగాణ నారాయణ నాయక్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కర్ణాటక మాజీ మంత్రి పరమేష్ నాయక్, హాజరుకానున్నారు అందులో భాగంగా శివ అంజన్ దేవాలయం వద్ద ప్రతి సంవత్సరం డాక్టర్ సునీత శంకర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నారు అలాగే ఈ సంవత్సరం కూడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఎడ్లబండ్ల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి లక్ష రూపాయలు రెండవ బహుమతి 70 వేల రూపాయలు మూడవ బహుమతి50వేలరూపాయలు నాలుగో బహుమతి 40000వేల రూపాయలు నిర్ణయించడం జరిగింది గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు ఎడ్ల బండి పోటీలలో పాల్గొనదలచిన వారు ఒక బండికి ?2,000 రుసుము చెల్లించాల్సి ఉంటుంది రైతులు ఈ కార్యక్రమానికి పేరు నమోదు చేసుకోవడం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9000 895664 9912187783 సంప్రదించవలెను

# కూడేరులో అంబారాన్ని అంటిన రంజాన్ సంబరాలు



**కుటుంబ సభ్యులతో భక్తి శ్రద్దలతో రంజాన్ ఉపవాస ప్రార్థనలు**

**కూడేరు మార్చి 31 మనంన్యూస్** : కూడేరు మండల కేంద్రంలో వున్నా ఈద్గా మైదానంలో భక్తిశ్రద్ధలతో సోమవారం రంజాన్,ప్రార్థనలు నిర్వహించారు,ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూరంజాన్, పండగను పురస్కరించుకొని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగాఈ నెలను భావిస్తారు అని తెలియజేశారు, భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం అంతయు ఉపవాస దీక్షలతో ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈమాసంలో అవిర్భవించడమేఅని క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం అనితెలిపారు.ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠినముగా ప్రతిరోజు' ఉపవాస దీక్షలు,దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుందిఅని. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది అని తెలిపారు, ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారుఅని. పవిత్రమాసంలోదానధర్మాలకుకూడా ప్రత్యేకమైన స్థానం ఉంది.అని తెలిపారు, ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకంఅని తెలిపారు, ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు..

# డాక్టరేట్ పొందిన పెద్దన్నను సన్మానించిన ప్రజా సంఘాలు

**(కూడేరు) మార్చి 31 మనంన్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన పెద్దన్నను శాలువా కప్పి పూలమాలలు వేసి దళిత సంఘాలు నాయకులు ఘనంగ సన్మానించడం జరిగింది,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వికలాంగుడైన పెద్దన్నగత 30 సంవత్సరాల కాలం నుండి ఎంతో ఓర్పు సహనముతో ప్రజల సంక్షేమమే ప్రజాసేవే తన ఊపిరిగ భావించి ఎన్నో అష్ట కష్టాలకు ఎంతో ఓర్పు నేర్పులతో ప్రజల సంక్షేమ కొరకు వికలాంగుల హక్కుల సాధన కొరకు, విద్యార్థుల కొరకు,మహిళల్లో చైతన్యం తీసుకు రావడానికివికలాంగులు సమాజంలో గౌరవింపబడే విధంగ ఎన్నో పోరాటాలు చేసిన వికలాంగుడు పెద్దన్నను తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గుర్తించి ఆయన సేవలను సమాజానికి మరింత తెలిపే విధంగ మరింత పనిచేసే విధంగ డాక్టరేట్ ప్రధానం చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు,గతంలో కూడ పెద్దన్న ఎన్నో అవార్డులు రివార్డులు పొందారని వికలాంగుడైన సమాజ సేవలో ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగ నిలబడడం చాలా సంతోషకరమైన విషయం అని సంతోషాన్ని వ్యక్తం చేశారు, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రివార్డులు డాక్టరెట్లు పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు ఈసన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, విహెచ్పిస్ మండల అధ్యక్షులు చోళసముద్రము శ్రీరాములు, ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నాయకులుసూర్యనారాయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఎస్సీ ఎస్టీ ప్రజాసామక్య మండల అధ్యక్షులు కమ్మూరు కుంటప్ప గారి వన్నూరప్ప, ఉపాధ్యక్షులు ముద్దలాపురం జన్నె ఆంజనేయులు, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు వెంకట్రాముడు, ప్రజా సంఘాల నాయకులు అరవకూరు రమణ, పాత్రికేయులు ఉరవకొండ నియోజకవర్గం ఆంధ్రప్రభ పిసి ఇంచార్జ్ ఎర్రిస్వామి, విశాలాంధ్ర లేఖరి ఎర్రి స్వామి, సిద్ధప్ప, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు....



## రొళ్లలో భక్తి శ్రద్దలతో రంజాన్ పండుగా వేడుకలు



**రొళ్ల, మార్చి 31,మనంన్యూస్:** మండలకేంద్రమైన రొళ్లలో ముస్లీం సోదరులు సోమవారం రంజాన్ పండుగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గత నెల రోజులుగా ముస్లీం సోదరులు ఉపవాసం దీక్షలతో రంజాన్ సందర్బంగా భక్తి శ్రద్దలతో ఉదయం, సాయంత్రం తుచా తప్పకుండా మసీద్ లో ఎంతో భక్తి శ్రద్దలతో రంజాన్ ఉపవాస దీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి నెలవంక దర్శనం కావడంతో సోమవారం ఉదయం మసీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ముతువల్లి, ముస్లిమ్ పెద్దలు ఖురాన్ సారాంశం బోధించారు. ముస్లీమ్ తమ జెండాలను చేతబట్టి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఈద్గా మైదానం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఒకరికి నొకరు అలింగనం చేసుకుని రంజాన్ ఉపవాస దీక్షను విరమించారు. ముతువల్లి, ముస్లిమ్ పెద్దలు, ముస్లీం సోదరులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**డి హిరేహల్ మార్చి 31 మనంన్యూస్ :** మండలంలో ఈద్ ముబారక్( రంజాన్)ను ముస్లిం పెద్దలు ముస్లిం సోదరులు నడుమ అంగరంగ వైభవంగా వారి సంప్రదాయపద్ధంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు అందరూ ఆయా గ్రామాలలో మసీదుల దగ్గరకు పెద్ద ఎత్తున చేరుకుని నమాజ్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పండుగలో అతి పవిత్రమైన పండుగ రంజాన్ ఒకటని అన్నారు. కటోర ఉపవాస దీక్షలు చేస్తూ దైవ ప్రార్థనలో మాసమంతా ఆధ్యాత్మిక చింతనలతో పెద్దలపట్ల ప్రేమాభిమానాలు పంచుకుంటూ సోదర భావంతో జరుపుకునేదే రంజాన్ పండుగని వారు తెలియజేశారు. ఈద్ ఉల్ ఫ్రీత్ జరుపుకుంటారని రంజాన్ నెలలో ప్రతి ముస్లిం ఉపవాసం ఉండి సామూహిక ప్రార్ధన చేస్తారని తెలియజేశారు. ప్రజలందరూ అల్లా ఆశీస్సులతో చల్లగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా ఇబ్రహీం సాబ్ ఇమ్రాన్ దాద కలందర్ కాసిం పేరా ఖాదర్ బాషా వలి షేక్షావలి ముస్లిం పెద్దలు కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాబా సాహెబ్ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

**గుడిబండ, మార్చి 31,మనంన్యూస్:** గుడిబండ మండలం, మోపురుగుండు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు సోమవారం భూమిపూజ నిర్వహించినట్లు గుడిబండ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహదాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి దాతృత్వంతో మోపురుగుండు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్ లు దివాకర్, లోకేష్, ఎఎల్ శివ, జె. మూర్తి, మహాలింగప్ప, పునీత్, బజ్జప్ప, రవికుమార్, నరసింహమూర్తి, గిరి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింలకు న్యాయం చేయాలి

### – వక్ బోర్డ్ బిల్లుకు మద్దతు ఉపసంహరించుకోవాలి – వైఎస్ఆర్సిపి నాయకులు అమానుల్లా



**హిందూపురం టౌన్ మార్చి 31 (మనంన్యూస్):** హిందూపురం పట్టణంలోని ఆల్ హీలాల్ మైదానంలో రంజాన్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ముస్లింలు ప్రార్ధనలలో పెద్ద ఎత్తున పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అమానుల్లా మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ముస్లింలకు అన్ని విధాల అన్యాయం చేస్తూ ఉంది, ముస్లింలపై పెత్తనం కోసం వక్ బోర్డ్ బిల్లును ప్రవేశపెట్టి ముస్లింలపై చిన్న చూపు చూస్తూ ఉంది, ఈ బిల్లుకు ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మద్దతు పలకకుండా చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతును రద్దుచేసి ముస్లింలకు అండగా నిలబడాలని కోరారు. ఇలాంటి చర్యలతో భారతదేశంలో మతసామరస్యంకు భంగం కలిగే చర్యలు, మతోన్మాదాలకు పూనుకుంటున్న బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలుపకుండా ముస్లింలకు న్యాయం చేయాలి. ఈ బిల్లును ఎట్టి పరిస్థితిలలో అంగీకరించేది లేదని తెలిపారు. నా మైనారిటీలు అంటూ గొప్పగా చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం మైనారిటీల గొంతు కోసే ప్రయత్నంకు మద్దతు తెలుపకుండా బిల్లుకు మద్దతు ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో నిరసనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాష, ఇనాయాతుల్లా,నయాజ్, రాహిల్, అఫనాన్, మొదలగు వారు పాల్గొన్నారు.

## అలరించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు : సత్కరించిన దేవాలయ కమిటీ



**ధర్మవరం మార్చి 31 మనం న్యూస్ :** పట్టణంలోని కొత్తపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ లలిత నాట్య కళానికేతన్ చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ వారు శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామలాలిత్యలతో పాటు వారి శిష్యులైన 50 మంది చిన్నారులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. శాస్త్రీయ నృత్య ప్రదర్శనల్లో ముఖ్యంగా భరతనాట్యం, కూచిపూడి,అన్నమయ్య, సంకీర్తనలు, వెంకటేశ్వర స్వామికి నృత్య నీరాజనం వంటివి ఎంతగానో ఆకట్టుకున్నాయి.



## దానగుణం - దయాగుణం సమాజంలో మార్పుకు అవకాశం





**హిందూపురం టౌన్ మార్చి 31 మనం న్యూస్:** రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక పట్టణంలోని అలహిలాల్ ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ పి యస్ జబీవుల్లా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక హిందూపురం పురపాలక సంఘం పరిధిలో ఆల్ హి లాల్ ఈద్ దర్గా మరియు రహమత్ పురం ఈద్గా నందు ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ఈ రంజాన్ మాసం పూర్తి చేసుకొన్న ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం పూర్తిగా క్రమశిక్షణతో కూడుకున్నదని మితాహారం ఉపవాసం శారీరక, మానసికరుగ్మతులతొలగించేఅద్భుతమై నటు వంటి ఆధ్యాత్మిక జీవన విధానమని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అవలంబిస్తేవిధానాలు దానగుణం దయాగుణం సమాజంలో మార్పులకు అద్దం పడుతుందని తెలి యజేశారు. అందరికీ ఆ అల్లా ఆయు ఆరోగ్యాలుప్రసాదించి,అనుకొన్నఅన్నిపనులను నెరవేర్చాలనిమనసారకొరుకుంటున్నా మని తెలియజేశారు.కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ముస్లిమ్ సోదరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ సమావేశం

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించుకుందాం



**అమడగూరు మార్చి 31 మనంన్యూస్ :** అమడగూ రు మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు ఎల్లంరాజు కార్యదర్శి నరసింహులు ఉపాధ్యక్షులు కే గంగాధర్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీన. అమడకూరు మండల కేంద్రంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ, కార్యక్రమ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. మండల వ్యాప్తంగా విచ్చేసిన ఎస్సీ ఎస్టీ సభ్యుల నుంచి సలహాలను తీసుకున్నారు. అలాగే విగ్రహావిష్కరణకు ఎవరెవరు ముఖ్య అతిథులని ఆహ్వానించాలని కమిటీ సభ్యులు తీర్మానించారు. అనంతరం , అంబేద్కర్ విగ్రహ స్థాపన ప్రాంతాన్ని రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ కాలే నాయక్ మరియు ఎంఆర్పిఎస్ మండల నాయకులు రామాంజులు, టిడిపి నాయకులు నంజప్ప చంద్ర లు పరిశీలించి, పలు సూచనలు చేశారు.. అంబేద్కర్ విగ్రహావిష్కరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని , నభూతో. నా భవిష్యత్ అనే విధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వందలాది మందిని తరలించి దిగ్విజంగా జరుపుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ మండల ప్రెసిడెంట్ ఏ . రామాంజులు, ఉత్తప్ప, సురేష్ చంద్రశేఖర్, రామకృష్ణ,.సి శ్రీని వాసులు. చలపతి,బావయ్య, శ్రీనివాసులు, నాగభూషణం, నాగప్ప, నాగేంద్ర, రమేష్, రవిచంద్ర, రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత గొడవల్ని పార్టీలకు ఆపాదించవద్దు

- పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగింది
- గ్రామంలో ఎలాంటి ఫ్యాక్షన్, రాజకీయ గొడవలు లేవు
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రకటన





**అనంతపురం. మార్చి 31 మనంన్యూస్ ప్రతినిధి** : రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటనకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ లు పేర్కొన్నారు. గ్రామంలో ఉగాది పండుగ నేపథ్యంలో కొందరు తమ పెద్దల సమాధుల వద్ద, దేవాలయం వద్ద పూజలు చేసి వస్తుండగా ఒక చిన్న సంఘటనతో ఈ గొడవ మొదలైందన్నారు. క్షణికా వేశంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారన్నారు. ఈ క్రమంలో పాపిరెడ్డి పల్లిలో ఓ వ్యక్తి మరణించడం చాలా బాధాకరమన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత గొడవలతో జరిగిన సంఘటనలను కూడా వైసిపి నాయకులు పార్టీలకు, రాజ కీయాలకు, కులాలకు ఆపాదిస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటివరకు పాపిరెడ్డి పల్లి గ్రామంలో ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలు లేవని వారు స్పష్టం చేశారు. ఒక వ్యక్తి మరణాన్ని రాజకీయంగా వాడుకునేందుకు వైసిపి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనేనని వారు స్పష్టం చేశారు. గ్రామాల్లో ఫ్యాక్షన్ గొడవలు, రాజకీయ గొడవలను తెలుగుదేశం పార్టీ మరీ ముఖ్యంగా పరిటాల కుటుంబం ఎటువంటి పరిస్థితిలోనూ ప్రోత్సహించదని సునీత, శ్రీరామ్ లు అన్నారు.

# పాామిడిలో ఘనంగా రంజాన్ జరుపుకున్న ముస్లిం సోదరులు





**పామిడి మార్చి 31 మనంన్యూస్** : ఎంతో పవిత్రంగా గత 30 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఆదివారం ముగిశాయి. పామిడిలోని ముస్లిం సోదరులు అందరూ సోమవారం ఈద్-ఉల్-ఫితర్ నమాజుకు భారీ ర్యాలీగా బయలుదేరి ఈదుగాకు చేరుకున్నారు. ఉదయం 9 గంటలకు ఈద్-ఉల్-ఫితర్కి నమాజ్ చదువుకొని ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు సిఐ యుగంధర్ నమాజుకు వచ్చిన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# మనసున్న మారాజు పవన్ కళ్యాణ్..



- గతంలో ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామానికి చెందిన కౌలు రైతు హలీమా కుటుంబానికి అండగా రూ.లక్ష ఆర్థిక సహాయం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- హలీమా పట్టుచీర, రూ. 25 వేలు ఆర్థిక చేయూత, పండ్లతో రంజాన్ తోఫా
- గొట్లూరు గ్రామానికి వెళ్లి స్వయంగా అందజేసిన జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**అనంతపురం, మార్చి 31 మనంన్యూస్ :** ఇచ్చిన మాటను నిలుపుకుంటూ ఎప్పటికప్పుడు తన నిబద్ధతను చాటుకుంటున్న పవన్ కళ్యాణ్ మనసున్న మారాజు అని మరోసారి చాటారు. గతంలో ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామానికి చెందిన కౌలు రైతు హలీమా కుటుంబానికి అండగా కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్అదే విధంగాహ లీమాకుటుంబాన్ని గురు తుపెట్టుకుని మరి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రంజాన్ తోఫా పంపించారు. అలిమకు పట్టుచీర, 25000 ఆర్థిక చేయూత, పండ్లతో కూడిన రంజాన్ తోఫాను గొట్లూరు గ్రామానికి వెళ్లి స్వయంగా జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు అందజేశారు. హలీమా కుటుకుటుంబానికి జనసేన అండగా నిలుస్తుందని పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, చిలకం మధుసూదన్ రెడ్డిలు తెలిపారు. పవన్ కళ్యాణ్గుర్తుపెట్టుకుని రంజాన్ తోఫా పంపుతారని ఊహించలేదని సంబరమాశ్చర్యంలో హలీమా కుటుంబ సభ్యులు మునిగిపోయారు. జననేత ఆదరణనుమరిచిపోలేవనివ్యాఖ్యానిస్తూ.. ఆనందభాష్పాలతో రంజాన్ తోఫా అందుకున్నారు. కష్టాల్లో ఉన్న తమను గుర్తుపెట్టుకుని మరి ఆదరిస్తున్న మనసున్నమారాజుపవన్కళ్యాణ్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. సర్వ మతాలను గౌరవించడమే సనాతన ధర్మం అని పవన్ కళ్యాణ్ మరోసారి విస్పష్టంచేశారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, రాపా ధనంజయ, జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్ స్వామి,కుమ్మరమురళి,సంపత్, వల్లంశెట్టి వెంకట రమణ నాయకులు మహేష్, శ్రీకాంత్ రెడ్డి, మల్లీ, బాబు,రమణ,పార్టీశ్రేణులుతదితరులు పాల్గొన్నారు.

# నేడు గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప జన్మదినోత్సవ వేడుకలకు భారీ ఏర్పాట్లు



**మడకశిర, మార్చి 31,మనంన్యూస్:** నేడు ఏప్రిల్ 1న మంగళవారం మడక శిర మండలం, గుండుమల మాజీ ఆదర్శ సర్పంచ్ చంద్రప్ప జన్మ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు గుండుమల ప్రజలు, టిడిపి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేసున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సర్పంచ్గాచంద్రప్ప పంచాయతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ మడకశిర మండలంలోనే గుండుమల పంచాయతిని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దిన ఘనత గుండుమల చంద్రప్పదే నన్నారు.ఏది ఏమైనను నేడు గుండుమలలో నిర్వహించనున్నచంద్రప్పజన్మదినవేడుకలకుపంచాయతీ ప్రజలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

# అశేష భక్తుల మధ్య శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి రథోత్సవం...





**గుంతకల్లు మార్చి 31 మనం న్యూస్ :** పవిత్రమైన పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిరథోత్సవాన్నిసోమవారం సాయం త్రం వైభవంగా నిర్వహించారు. ఉగాది పండుగ ఉత్సవాల్లో భాగంగా శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజాలు చేశారు. ఉత్సవాల రెండో రోజు ఉదయం స్వామివారి మూల విరాట్టుకు అభిషేకాలు, సువ ర్ణాలంకా రాలు, పుష్పాలంకారాలు, మధ్యాహ్నం మహా మం గళ హారతి గావించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయం త్రం రథోత్సవ ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీ సీతా రామలక్ష్మణస్వామివార్లఉత్సవ విగ్రహాలను రథంపై అసీనులనుగావించి,అలంకారాలుచేశారు అనం తరం రథాంగ హెూమాన్ని చేపట్టి, సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.గుంత కల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పూజ లుచేసి, రథో త్సవంలో పాల్గొన్నారు.జై వీర హను మాన' నామస్మరణతోస్వామివారిరథాన్ని భక్తులు దూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు రథం వద్ద సమర్పి ంచి,మొక్కులనుతీర్చుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఆలయకార్య నిర్వాహణాధికారి, ధర్మకర్తల మండలి చైర్పర్సన సుగుణమ్మ,ట్రస్టుబోర్డుసభ్యులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మానస నృత్య కళాకేంద్రం చిన్నారుల నాట్య ప్రదర్శనలు

సత్కరించిన జిల్లా కలెక్టర్



**పుట్టపర్తి మార్చి 31 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. ధర్మవరం పట్టణంకు చెందిన మానస నృత్య కళా కేంద్రం నాట్య గురువు మానస, ఆమె శిష్య బృందంపాల్గొనిశాస్త్రీయనృత్యప్రదర్శ నలిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాగా నాట్య గురువు మానస, ఆమె శిష్య బృందం ప్రద ర్శించి న నృత్య ప్రదర్శనలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వారి నాట్య ప్రదర్శనలు తిలకించిన జిల్లా కలెక్టర్ చేతన్ నాట్య గురువు మానసతో పాటు ఆమె శిష్య బృందంను సత్కరించి వారికి జ్ఞాపికలు అందజేశారు.

# ప్రార్థన మందిరాల్లో పాల్గొని ముస్లీమ్ లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..



**గుంతకల్లు మార్చి 31 మనం న్యూస్ :** రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం గుంతకల్లు ముస్లిం సోదరులతో ఈదుల్ ఫితర్ నమాజ్ లో పట్టణలో హజరత్ మస్తాన్ వాలి దర్గా లోని ఈద్గా ప్రాంగణంలో రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు శ్రీనివాసులు,గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు నారాయణ లు పాల్గొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జ్వరం మాట్లాడుతూ... ముస్లిం సోదరులకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలతో ఈ ప్రత్యేక రోజున ముస్లిం సోదరులకు ఆశీర్వాదాలు అల్లా ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

